"గుడ్ మార్నింగ్ కుమార్‌గారూ."

తనకు సుపరిచితమైన కంఠం, అతి దగ్గరగా వినిపించే సరికి, తలెత్తి చూశాడు కుమార్.

"విజయా! నువ్వా?" అన్నాడు ఆనందంగా.

"ఈ కుర్చీలో కూర్చోవచ్చా?" నవ్వుతూ అడిగింది.

"తప్పకుండా, కూర్చో. ఏమిటి ఈ వూరెప్పుడొచ్చావ్? ఎక్కడుంటున్నావు?" ఆనందంతో కూడుకున్న కంఠంతో అడిగాడు.

# విశాలి - విజయ

'స్వప్నాదేవి'



"ఈ వూరొచ్చి రెండ్రోజులైంది. మా అంకుల్ వరసైన ఓ బంధువు వుంటే అక్కడ దిగాను. అలాగే ఈ ఆఫీసులో ఎమౌంట్ రావాల్సి వుంది. అందుకని ఇలా వచ్చాను."

"ఏమిటి. మా పత్రికలో కూడా నీ సీరియల్స్ వస్తున్నాయా!" ఆశ్చర్యంగా అడిగాడు కుమార్.

చిరునవ్వు నవ్వుతూ "అవును" అంది.

"ఏం పేరుమీద వ్రాస్తున్నావ్? నేనసలు గమనించలేదు." అన్నాడు.

"విజయకుమార్!" అంది అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

"ఈజిట్! ఆ పేరు నీదా! వెరీ ఎట్రాక్షన్!" అన్నాడు.

"ఏమిటి! నా పేరా? సీరియలా?"

"సీరియల్ గురించి నేనంటున్నది. ఆ పేరు ఎందుకు పెట్టుకున్నావ్? ఇదివరకు విజయ అనే రాసేదానివిగా?"

"అవును. కానీ మూడేళ్ళనించి విజయకి కుమార్‌ని కలుపుకున్నాను" అంది. కంఠంలో వణుకు సన్నగా ప్రారంభమయింది.

అప్పుడు అర్థమైంది కుమార్ అన్నది తన జ్ఞాపకార్థం ఆమె చేర్చి రాస్తుందని. ఆమెవైపు చూడలేక తల దించుకున్నాడు కుమార్.

"జీవితంలో నిన్నందుకోలేక పోయాను. నిన్ను కనీసం కాగితంలోనైనా నా తోడుగా వుంచుకుందామని, వుంచుకున్నాననీ తృప్తి పడుతున్నాను" కళ్ళలో తడి. కన్నీళ్ళు వుప్పెనల్లే బయటకి కక్కేలావుంది.

"సారీ విజయా! కనీసం ఇంకో నెల ఓపికపడితే మన జీవితం హాయిగా వుండేదేమో! నేనే తొందరపడ్డాను. ప్చ్! తొందరపడ్డాను. అనుభవిస్తున్నాను" అన్నాడు దిగులుగా కుమార్.

"విధివ్రాత నాకు అలా రాసిపెట్టి వుంది. అలా జరిగింది. నువ్వేం చేస్తావ్. సర్లే అదంతా పాత కథ. దాన్ని వొదిలెయ్! మీ

శ్రీపతి అన్ని విషయాల్లో సూపర్ హిట్ ఫిలిమేనా?" అంది కళ్లు తుడుచుకుంటూ.

"ఆ! ఆమె అన్ని విషయాల్లో మంచిదే. ఆ మంచితనానికి. ఆమె ఓర్పుకి. ఆమె ఆదరణకి సరితూగలేక. సరిపెట్టుకోలేక నరకం అనుభవిస్తూ జీవిస్తున్నాను" అన్నాడు.

"ఏమిటి కుమార్? నువ్వేనా ఇలా మాట్లాడుతూంది? నో! టేకిట్ ఈజీ!" అంది.

విరక్తిగా నవ్వుతూ "ఆ! అంత తేలికే! మనసివ్వడం. ప్రేమించడం. విడిపోవడం- ఇంకా మరణించడం-అన్నీ తేలికే. కాని ఆఖరిది మాత్రం తెగించి చేయలేని అసమర్థుణ్ణి."

ఇంతలో బోయ్ వచ్చి "అమ్మగారూ మిమ్మల్ని ఎడిటర్‌గారు పిలుస్తున్నారు!" అన్నాడు

"ఆ! వస్తున్నానపద! వెళ్ళొస్తా కుమార్" మళ్ళీ కలుస్తాను!" అని లేచింది.

"సాయంత్రం వస్తావా! అలా మా ఇంటికి వెళదాం!"

"అలాగే"

వెళుతున్న విజయని చూస్తూ ఆలోచనల్లోకి.ఆ తరువాత గతంలోకి జారిపోయాడు.

* * *

"కుమార్! ఈ సెలవుల్లో మా వూరు వెళుతున్నాను. అమ్మా నాన్నవాళ్ళని చూసి చాన్నాళ్ళయింది." అంది అతని వీపుకి తన వీపు ఆన్చి కూర్చున్న విజయ.

"ఓకే! లీవ్ గ్రాంటెడ్. బట్ ఆన్ కండిషన్-ఓన్లీ టెన్ డేస్. పదకొండోరోజు ఇక్కడుండాలి. అంతేగాక మన పెళ్ళి విషయం మీ యింట్లో ఈ సెలవుల్లోనే. ఈ పది రోజుల్లోనే- చెప్పెయ్యాలి." అన్నాడు కుమార్.

"అలాగే" అంది సిగ్గుపడ్తూ విజయ

"ఎప్పుడెళ్తున్నావ్?" అడిగాడు కుమార్.

"రేపు నైట్ కోణార్కకి!"

"సరే నేనూ స్టేషన్‌కి వస్తాను. ఇక వెళ్దామా?" అన్నాడు అతను లేవడానికి సిద్ధపవుతూ.

ఇద్దరూ పార్కులోంచి బైటకివచ్చారు. రిక్షా మాట్లాడి ఆమెని "వుమెన్స్ కాలేజీకి పంపించి. తను నెమ్మదిగా నడుస్తూ ఆలోచిస్తున్నాడు కుమార్.

కుమార్ డ్రాయింగ్ ఎగ్జామ్స్ ప్రాశాడు. అతను బి.యస్‌సి. పాసయ్యాడు. చిన్నతనం నించీ డ్రాయింగ్ అంటే ఇష్టం. తల్లీ తండ్రీ చిన్నతనంలోనే చనిపోతే. పెళ్ళయినఅతని అక్క.బావలసహాయంతో తన స్వతంత్ర కృషితో. తెలివితేటలతో బి.యస్‌సి. పాసయి డ్రాయింగ్ కూడా నేర్చుకుని. ఫైనల్‌గా ట్రెయినింగ్‌కు అటెండ్ అవుతున్నాడు.

ట్రెయినింగ్ ఓ నెల. వుమెన్స్ కాలేజీలో. అతని ఫ్రీ టెస్టు. పదిరోజులు గడిచేసరికి అతన్ని ఎన్నో విషయాల్లో. విజయ అనే అమ్మాయి ఆకర్షించింది. ఆమెని కూడా కుమార్ నడత. మాట తీరూ. అన్నిటినీ మించి అతని వినయం ఆమెకు అతనిపై ప్రేమని కలిగించాయి.

అలా అలా వారిద్దరు ప్రేమ బంధువులుగా మారి. వార్డెన్‌కి ఏదో సాకు చెప్పి ఇద్దరూ పార్కులు. సినిమాలు. హోటల్స్‌లో కలుసుకుంటూ తమ ప్రేమని హిమాలయాల్లా పెంచుకున్నారు. ఆ పరిచయాన్ని ఆ ప్రేమనీ. పెళ్ళిగా మార్చుకుందామని ఇద్దరూ కూడబలుక్కున్నారు. కుమార్ వైపు అభ్యంతరం లేదు. కానీ జాబ్ వచ్చేదాకా పెళ్ళిచేసుకోకూడదని చెప్పాడు. ఈలోగా తనతలిదండ్రులకుచెప్తానని.పర్మిషన్ తీసుకుంటానని చెప్పింది. ఇంతలో కాలేజీకి సెలవులొచ్చాయ్ ఆ రోజు కూడా ఇదివరకులా పార్కులో కలుసుకుని తమ అభిప్రాయాల్ని వెల్లడించుకున్నారు.

నెల ఉరికినే గడిచిపోయింది. 'విజయ వెళ్ళి నెల. అమ్మో విజయ ఇన్నాళ్ళుండిపోయిందా? నో! నో! నా విజయ వుండలేదు. ఏదో జరిగింది. ఏమయివుంటుంది?' కుమార్ మనస్సు కలవరపడుతూంది. ఆమె చెప్పిన పదిరోజులు దాటాకా రోజూ పార్కులో అరగంటపైగా చూస్తూ.... చూస్తూ....నెల గడిపాడు. అయినా విజయ రాలేదు. పోనీ లెటర్ అయినా రాయలేదు. తన అడ్రస్ తెలుసుగా. పోనీ తను రాద్దామనుకున్నా తనకి ఆమె వూరు పేరు తప్ప ఇంకేం తెలియదే! ఎలా? ఏం చేయాలి? మధనపడుతూ. నీరసించిపోతూ. దిగులుతో కృంగిపోతూ చాలా చిక్కిపోయాడు. కుమార్.

నలభై రోజులు గడిచాక నలభై ఒకటో రోజు అతని అడ్రస్‌కి ఓ లెటర్ వచ్చింది. ఆకాశంలోకి ఎగిరినంతసంబరపడిపోయాడు కుమార్. గబగబా చించి ఆతృతగా చదువుకున్నాడు.

అంతే!

అతని ముఖంలో దిగులు!

"డియర్! కుమార్!


నీ విజయ వ్రాయునది.

వ్రాసేది ఏముంది? ఏమని వ్రాయను?

మనం అల్లుకున్న ఊహల పల్లెపందిరి వాడిపోయిందని. మన ఆశలు. ఆనందాలు అడియాశలుగా. ఆవేదనలుగా మిగుల్తాయని అనుకోలేకపోయాను. నన్ను క్షమించు కుమార్! నన్ను క్షమించినా. క్షమించకున్నా నన్ను.... నన్ను....మరచిపోవడం ముఖ్యం. ప్లీజ్.... ఇది ఈ అభాగ్యురాలి అభ్యర్థన. ఎందుకూ అని అడక్కు.... కారణం ఏదైనా. నన్ను ప్రేమించిన నిన్ను ఈ విషయంలో ఇబ్బంది పెట్టను. నువ్వు పెళ్ళి చేసుకో. హాయిగా జీవించు. ఇంతే ఇంకేం చెప్పలేని అభాగ్యురాలు.

—విజయ

ఉత్తరం చదువుతున్న కుమార్ ముఖంలో నెత్తురు లేనట్లు మాడిపోయింది. శరీరమంతా చెమటలు పోశాయి. ఏం చేయాలి? తనేం కావాలి? ఎందుకిలా చేసింది! ఇది నిజమేనా? నో! ఒకసారి ఆమె వూరు వెళ్ళిస్వయంగా కలుసుకోవాలి. ఎలా? ఆ! విశాలి? అవును. విశాల్ని కలవాలి. ఆమెకి విజయ అడ్రసు తెలుస్తుంది. వెంటనే ఆమె కోసం వుమెన్స్ కాలేజీకివెళ్ళాడు కుమార్.



విశాలి అతన్ని చూసి నవ్వుతూ ఎదు రొచ్చింది. ఆమెను పర్మిషన్ మీద బైటికి తీసుకొచ్చాడు.

"విశాలిగారూ! మీరు నాకో సహాయం చేయాలి!"

"చెప్పండి! నావల్ల అయ్యేదయితే తప్ప కుండా చేస్తాను" అంది విశాలి.

"ఏం లేదండీ! విజయ సెలవలకని వెళ్ళి ఇంతవరకు రాలేదు. కానీ 40 రోజుల తరువాత నిన్న ఆమె దగ్గర్నించి లెటర్ వచ్చింది. కానీ అందులో తన్ని మర్చిపొమ్మని. నన్ను వేరెవరినన్నా పెళ్ళి చేసుకొమ్మని రాసింది. నాకు అది నమ్మ బుద్ధి కావటంలేదు. అందుకే వాళ్ళ వూరు వెళదామనీ. అడ్రస్ మీకు తెలుస్తుంది కదానీ...." అడిగాడు కుమార్.

"అయ్యయ్యో! సారీ అండీ విజయతో క్లోజ్‌గా వుంటానేగానీ ఆమె అడ్రస్ ఎప్పుడూ అడగలేదు. ఆఁ! ఓ అయిడియా! అది పత్రికలకి కథలు. సీరియల్స్ రాస్తుం టుంది. ఆ పత్రికల్లో తన ఇంటి అడ్రసు ఇస్తుందేదట. నాతో అనేది. అక్కడికి వెళ్ళివద్దాం, రండి" అని అతన్తో కదిలింది.

అడ్రస్ దొరికింది. కుమార్ ఆనందానికి అంతు లేదు. "థ్యాంక్స్ మిస్ విశాలి!" అన్నాడు.

"నో మెన్షన్! ఇదేం పెద్ద ఘన కార్యమా!" అంది నవ్వుతూ. ఆమెకీ అత నంటే యిష్టం.

"నేనిప్పుడే వెళ్తాను విజయవాళ్ళ వూరు. పదండి మిమ్మల్ని హాస్టల్‌లో దింపి వెళ్తాను" అన్నాడు.

"నే నిప్పుడు హాస్టల్‌కి వెళ్ళనండి. మీతో వస్తాను. మీకేమన్నా అభ్యంత రమా?" అంది.

"నోనో! నాకేం అభ్యంతరం లేదు. కానీ మీ వార్డెన్ ఏమన్నా—"

"ఏం భయం లేదు. నేనేదో చెప్తాలెండి! పదండి."

విజయా వాళ్ళ వూరు ఏలూరు వెళ్ళారు. ఇద్దరూ. ఓ వీథిలోకి వెళ్ళి అడ్రస్ చూపించారు. ఇంకొంచెం పైకెళ్ళమన్నారు. ఎదు రయిన ఓ యువకుడ్ని అడిగారు.

అతను ఆ చీటీ చూసి. "ఆఁ! తెలుసు! మీరెవరు?" అని ప్రశ్నించాడు.

"మేము విజయవాడ నుంచి వచ్చా మండీ!" అన్నాడు కుమార్!

"ఓహో! నువ్వేనా కుమార్ అంటే!" అన్నాడు వెటకారం ధ్వనించేలా.

తలూపాడు కుమార్.

అతను వెకిలి నవ్వొకటి నవ్వి. "ఆమె నా మరదలు. నేను ఆమెని పెళ్ళిచేసుకో బోతున్నాను వారం రోజుల్లో మా పెళ్ళయి పోతుంది. ఇందుకేగా మీ రొచ్చింది. ఇక వెళ్ళి రండి!" అని వెనక్కి మళ్ళాడు.

కొండ విరిగి మీద పడినంతగా ఫీల య్యాడు కుమార్. విశాలికూడా బాధ కలిగింది. దిగులుగా. నీరసంగా వెనుదిరిగిన కుమార్‌ని అనుసరించింది ఆమె కూడా. విజయవాడ వచ్చేశారు.

మూడు రోజులు గడిచాయి. వారం.... నెలా .... అలా రెండు నెలలు గడిచి

## చెలీ! చలి

ప్రేయసి! మోము గుండ్రదన మ
రీమరి గుండ్రదన అంకపాళి పో
టీ యొసరించు గుండ్రదని క
టిస్థలి గుండ్రదని నోరు గుండ్రనై
పోయితి వీవు! నా వినతి
పూర్తిగ గుండ్రదనిదైన గుండుసు
న్నా యొసరింతువో! చలి ది
నమ్ముల చాల కృతఘ్నురాలపై



మెండుగ తెల్లునాట నిక
మీదట నేర్పడు మండలాలు ప
న్నెండగు నూర్లు మాత్రమట
నీ యొడలిన్ శతకోటిమండలా
లుండెను! వక్త్రమండలము
ఉన్నతమౌ కుచమండలమ్ము బ్ర
హ్మాండమువంటి నీ జఘన
మండల మెన్నని చెప్పుదున్ చెలీ!

అతివరో! నాకు మూడు పదు
లంచు వయస్సును చెప్ప తెప్ప పే
గతి పదవీచ్యుతిన్ గలుగ
కౌగిలి రద్దు—సుఖంబు రద్దు—ఈ
హితములు రద్దు బొత్తిగ ఇ
టీవల ముద్దులు గూడ రద్దు చే
సితి విటు సీతువెల్ల గడచెన్
మధుమాస మిటెట్లు సాగునో!

ఈ రకమైన సీతువు స
హింపదలంచితిరేని దైవ చిం
తా రతి దేహధారణ మొ
నర్పుడు లేద కుటీర మొండు నా
చారమునందు వేసికొని
చక్కనిదానిని ప్రక్కజేర్చి వ
క్షోరుహపాళి బిట్టదుము
కొంచు పరుండుడు మీకు మేలగున్

—ఉత్పల

పోయాయి. కుమార్ చాలా మారిపోయాడు. ఇదివరకటి హుషారు లేదు. తాజాదనం, హుందా అన్నీ నశించాయి. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ అలాగే రోజుల్ని గడిపేస్తున్నాడు.

మరో వారంలోగా జాయినవ్వమని అతనికి ఓ ప్రముఖ పత్రికనించి అపాయింట్‌మెంట్ వచ్చింది. విధిలేక భుక్తికోసం అందులో చేరాడు! మనసుకి కొంత బాధ తగ్గినట్లుగా అనిపించింది. అంతలోనే విశాలి ఆ ఆఫీసులో టైపిస్ట్‌గా చేరింది. ఆమె పరిచయం. అతనికి కొంచెం బలాన్నిచ్చింది.

విశాలి ఎప్పుడూ నవ్విస్తూ. కుమార్‌లో వెనుకటి ఆలోచనలు గుర్తురాకుండా. భవిష్యత్తు గూర్చి. సమాజం గూర్చి. ఎంతో ఆనందంగా. ఆవేశంగా ఆలోచించేటట్టు విడమర్చి. విశదీకరిస్తూండేది. అలా అలా ఇద్దరి మధ్యా ఓ అందమైన స్నేహం ఏర్పడింది. కానీ ఒకసారి దెబ్బతిన్న కుమార్ మళ్ళీ ఆ ప్రేమజోలికి పోదలచుకోలేదు.

కానీ. విశాలి–

ఆమె కుమార్‌తో స్నేహాన్ని. దాంతో పాటు. మనసులో అతనిపై ఎన్నో ఆశల్నీ కోరికల్నీ పెంచుకుంది. బైట పెట్టే సమయంకోసం ఎదురుచూస్తుంది.

ఓరోజు—

ఇద్దరూ బరాజ్‌కి వెళ్ళారు. అలానడుస్తూ చల్లని గాలిలో. మనసు పరవశిస్తుండగా మెల్లగా బైటపెట్టింది. అంతా నెమ్మదిగా విన్నాడు కుమార్.

అతన్నించి సమాధానం కోసం ఎదురు చూస్తోంది విశాలి. "మీరు కాదంటే బలవంతం ఏం లేదు. నామీద జాలితో చేసుకోమనడం లేదు. ఆడదాన్ని సహజంగా బైటపడ్డాను."

"క్షమించు విశాలీ! నిన్ను చేసుకోడం వల్ల నాకు నష్టం ఏమీలేదు. కానీ అందువల్ల నీకు సుఖం దొరకదు. బ్రతుకంతా కష్టాలమయం అవుతుంది. మనిషిగా దూరమయింది విజయ. కానీ నా మనసునిండా ఆమె రూపం. నా పెదవితో పలికే నామం ఆమెదే. అలాంటిది నిన్ను...."

"మనసులోంచి ఆమె రూపాన్ని చెరుపుకోమని నేను అనడంలేదు. ఆమె పేరు తలవవద్దు అని కూడా అనను. ఓ భారతదేశ స్త్రీకి మాంగల్య భాగ్యం ప్రసాదించమంటున్నా. కట్నాలు. కానుకలు అని వేధించుకుతినే మా పాలిట యమపాశాన్ని తప్పించమని. తప్పించగలవనే ఉద్దేశంతో అడుగుతున్నా. ప్లీజ్.... నువ్వు కాదంటే నేను.. నేను.." అంటున్న ఆమె నోటిని తన చేత్తో మూసేశాడు కుమార్.

"విశాలీ! నన్నర్థం చేసుకోలేవా?" అన్నాడు ఆమెని అమాయకంగా చూస్తూ

"నిన్నర్థం చేసుకున్నాను కనుకే అర్థిస్తున్నాను కుమార్. ఈ దీనురాల్ని కనికరించలేవా? ఇంకో విషయం కూడా విను కుమార్. ఒకవేళ విజయ ఏ పరిస్థితుల్లోనయినా తిరిగొస్తే కుమార్ ప్రక్కస్థానం విజయదే. అప్పుడు నేను సంతోషంగా పక్కకి తప్పుకుంటాను- నన్ను నమ్ము. ప్లీజ్...." అంది కళ్ళలో నీళ్ళు వస్తుండగా.

"సరే. నీ యిష్టం. కానీ మన పెళ్ళయ్యాక నువ్వు ఉద్యోగం మానెయ్యాలి అది నీకు.." అంటున్న అతని మాటలకి అడ్డువస్తూ "తప్పకుండా నువ్వేది చెప్పినా వింటాను!" అంది ఆనందంగా.

కుమార్ అక్కా బావలు. విశాలి పిన్ని. బాబాయ్ సమక్షంలో రిజిష్టర్డ్ మారేజ్ చేసుకున్నారు ఇద్దరూ. ఓ చిన్న యిల్లు తీసుకుని కాపురం మొదలుపెట్టారు.

కాలం హాయిగా గడుస్తోంది. కుమార్ విశాలిల కాపురం చూసేవారికి ముచ్చట గొల్పినా. విశాలి మనస్సుని ఆనందపరచినా. కుమార్‌కి మాత్రం అంతసంతృప్తిగా లేదు. కారణం అతనికి విజయ తలపుకి రావడం. ఆమెని మరువలేకపోతున్నాడు. ఒక్కోసారి విశాల్ని విజయ పేరుతో పిలిచేవాడు- అయినా ఆమె బాధపడేది కాదు "పోనీ అలానే పిలవండి" అనేది. కాని అతనిమనసు అందుకు అంగీకరించేది కాదు. విశాల్ని అతను ఏనాడూ మనస్ఫూర్తిగా తాకలేదు. ఆమె బలవంతం మీద. అయిష్టతని బయటకి కనిపించకుండా నడుచుకొనేవాడు ఇప్పుడతనికి రెండు సంవత్సరాల పిల్లాడు రాజా.

"సార్.... ఎడిటర్‌గారు పిలుస్తున్నారు" అన్న బోయ్ పిలుపుకు ఉలిక్కిపడి ఆలోచనల్ని ఆపేశాడు కుమార్.

సాయంత్రం వస్తానన్న విజయకోసం గంటపైదాకా వెయిట్ చేశాడు ఆఫీసులో. కాని ఆరు కాలేసు- నెమ్మదిగా. బైటికివచ్చి విజయగురించి ఆలోచిస్తూ ఇంటికి బైలుదేరాడు.

అతని రాకకోసమే ఎదురుచూస్తూ గుమ్మంలోనే నిల్చుంది విశాలి.

"హమ్మయ్య వచ్చేశారా! మీకోసం గంటనించి ఎంత టెన్షన్‌గా ఎదురుచూస్తున్నానో తెలుసా?" అంది

"ఏమైంది విశాలీ?" అడిగాడు కుమార్ ఇంట్లోకి వచ్చి షర్ట్ ఊడతీసుకుంటూ.

"విజయ వచ్చి వెళ్ళిందండీ!" అంది నవ్వుతూ.

ఉలిక్కిపడి చూశాడు కుమార్.

"అవునండీ. మళ్ళీ కలుస్తానంది. ఒకవేళ తాను రాకపోతే రేపు ఉదయమే మనల్ని తనున్న హోటల్ రూమ్‌కి రమ్మంది" హోటల్ పేరు చెప్పింది విశాలి.


కుర్చీలో నీరసంగా చతికిలబడ్డాడు- "కాఫీ ఇవ్వు విశాలీ" అన్నాడు.

ఆమె కాఫీ తెచ్చి యిచ్చి. అతను తాగుతుంటే ప్రక్కనే కూర్చుని చెప్పడం మొదలుపెట్టింది.

"మన సంసారం గురించి. ఆదాయం. అన్నీ అడిగిందండి! కాఫీ ఇస్తే తాగింది నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నట్లు. మీరు పత్రికలో ఆర్టిస్టు అనీ అన్నీ తెలుసట తనకి. తన సీరియల్ మీ పత్రికలోనే పడుతున్నదట. ఆఖరి వారం సీరియల్ ఇచ్చి. ఏదో ఎడిటర్‌తో పని వుండి వచ్చిందట! ఎంత విచిత్రం? పాపం భర్త పోయాడట తల్లి తండ్రీ అన్నయ్య దగ్గిరేవుండి ఈమెని చేరనీనైనా లేదట. ఎన్ని బాధలు పడ్తోందో మనిషి బాగా చిక్కిపోయిందండీ" ఉత్సాహంగా చెప్పుకుపోతోంది విశాలి.

కాని. కుమార్ మనసంతా విజయచుట్టే తిరుగుతుంది. అప్పటికప్పుడే ఆమెని చూడాలనీ. మాట్లాడాలనీ తహతహగా వుందతనికి. ఎలాగో ఆ రాత్రిని గడిపేశాడు ఎప్పుడు తెల్లారుతుందా అనుకుంటూ

ఉదయమే త్వరత్వరగా స్నానంచేసి.



బట్టలు నేసుకుంటుంటే వీధి గుమ్మం చప్పు డైంది. వెళ్ళి తీశాను. అంతే అవాక్కయి పోయాడు. ఎదురుగా నలుగురు పోలీసులు. ఇన్‌స్పెక్టర్. ఏంచేయాలో ఏం మాట్లాడాలో తెలియక బిగతీసుకుపోయాడు.

ఇన్‌స్పెక్టర్ గొంతు సర్దుకుని "మిస్టర్ కుమార్ మీరేనా?" అడిగాడు.

తేరుకుని "అవును" అన్నాడు.

"ఇది చూడండి." అంటూ ఓ లెటర్ యిచ్చాడతను. దానిపై తన అడ్రస్ క్లియర్‌గా. అందంగా వ్రాసి వుంది. గబ గబా విప్పి చదవసాగాడు. అది విజయ రాసింది.

"డియర్ కుమార్!"

అలా సంబోధిస్తున్నందుకు అన్యథా భావించకు. శరీరాలు. తదితరాలు శాశ్వతం కాదేమోకాని ప్రేమ మాత్రం శాశ్వతం. పవిత్రం. నిన్ను ఎంతగా ప్రేమించానో. నిన్ను పెళ్ళి చేసుకోవాలని ఎన్ని కలలు కన్నానో. అవి కుదరక నాలో నేను ఎంతగా కుమిలిపోయానో అదంతా చెప్ప లేని వ్యథ. కాని అదంతా భరించడానికి. తలొంచి మూడు ముళ్ళు వేసుకోడానికి కారణం కూడా నీపై నున్న ప్రేమే!

నిన్ను చేసుకుంటే— ఆ మరుక్షణం నిన్ను చంపేసి మెళ్ళో తాళి తెంచేసి. మరో తాళి కడతాననే మా మేనమామ ఫీం కారం. అప్రతిష్టపాలు చేస్తావా ఈ పెళ్ళిలో, మేమికఈ లోకంలో వ్యర్థం" అంటూ తల్లి దండ్రుల పట్టుదలలు - అన్నీ నన్నూ. నా కలల్ని చెరిపేసి నాలో నిరాశ కీని పెంచేశాయి. అప్పుడే ఇక నా జీవితం గురించి ఆలోచించడం మానేశాను. నీవు క్షేమంగా వుంటే చాలని అనుకున్నాను. అందుకే మా మామయ్యని చేసుకున్నా. పెళ్ళయిన నెలకి అతను ఏవో గొడవల్లో మరణించాడు. మరో రెండు నెలల్లో అతని ఆస్థి అంతా నాకు వచ్చింది! దానితో అమ్మా నాన్న. అన్నయ్య అతి తెలివిగా వాళ్ళ సొంతం చేసుకున్నారు. అప్పు డన్నాడు. నీ దగ్గరికెళ్ళి వివాహం చేసుకోమని. చూశావా కన్న తల్లిదండ్రీ. అన్న కూడా ఎంతగా దిగజారిపోయారో? నా మనసు ముక్కలయిపోయింది బాంధ వ్యాల మీద

నా భర్త ఆస్తిలో నాకున్న చిన్న పెంకు టింట్లో నివాసం వుంటూ- మళ్ళీ నా జీవ నాన్ని కథలు సీరియల్సు రాస్తూ. గడుపుతూ నీగురించి ఎంక్వయిరీ చేస్తున్నాను. నీవు ఓ ఇంటి వాడవయ్యావని ఆమె నా స్నేహితు రాలేనని తెలిపింది మళ్ళీ [illegible] నాతో సంతోషం. [illegible] కలిగాయి.

కాని ఆ ఆనందం క్షణంలో మాయమయి. నిన్ను పొందలేనినేను బ్రతకడం ఎందుకు అన్న ప్రశ్న నన్ను నిలదీసింది. అవును ఎవరి కోసం?

ఏ బంధం లేదు. ఏ ఆశా నెరవేరలేదు. ఎవరికేనా అవసరం యిప్పుడిక లేదు. అసలు లోకంలో నాలాగా ఆలోచిస్తే ఈ దేశానికి కరువు. జనాభా సమస్యకూడా తీరుతాయేమో! అందుకే మరణాన్నికూడా ఆనందంగా ఆహ్వానిస్తూ ఆఖరిగా నిన్నూ నీ సంసారాన్ని చూడాలని అనిపించివచ్చాను అంతేకాదు కనీసం నాశరీరం నీచేతులమీదుగా సమాధికావడం నాకెంతో తృప్తి. ఈ తృప్తి అయినా నాకు దక్కేలా చూడమని వేడు కుంటున్నాను— దబ్బుకి. స్వార్థానికి ప్రతి రూపాలయిన నావాళ్ళు నన్ను ముట్టుకుంటే నాకు పవిత్రత. ప్రశాంతత దూరమవు తాయి. ప్లీజ్ ఈనా ఒక్క కోరిక తీర్చవూ!

అర్థాంతరంగానైనా ఆనందంగా మర ణాన్ని ఆహ్వానిస్తున్న నీ ప్రియతమ — విజయ."

అది చదువుతుంటే కళ్ళనీళ్ళు వరదలై పొంగి పొర్లాయి కుమార్‌కి. గుండెల్లో దడ. ఇది నిజమా? కాకూడదు. అనే తపన అతన్ని తల్లడిల్లేలా చేస్తు న్నాయి.

ఇన్‌స్పెక్టర్ అన్నాడు: "చాలా సైమ యింది- మీరు అక్కడికొస్తే బావుంటుంది. రాత్రి హోటల్ రూమ్‌లో ఈమె శవం ప్రక్కన ఈ కవరు దొరికింది. అది చూసి ఆత్మహత్యగా నిర్ధారణ అయింది."

"ఆ! వచ్చేస్తున్నా! ఒక్క నిమిషం! అంటూ లోపలికెళ్ళాడు. విశాలిని లేపడానికి.

అంతలో లోపల్నించి "విశాలీ!" అని ఇల్లు అదిరిపోయేలా వినిపించింది. పోలీ సులు. యిన్‌స్పెక్టర్ లోనికెళ్ళారు.

ఎదురుగా మంచంమీద మరో శవం: నేలపై పడిపోయి కుమార్. అతని చేతిలో తెల్లని కాగితం. అందులో—యిన్‌స్పెక్టర్ దాన్ని అందుకుని ఆత్రంగా చదవసాగాడు.

ప్రియమైన శ్రీవారికి.

మీ విశాలి వ్రాయునది.

రెండేళ్ళలో మీ నించి నేను ఎనలేని ఆనందాన్ని. ఏ స్త్రీ అనుభవించలేని సుఖ సంతోషాల్ని అనుభవించాను. మాతృ మూర్తినీ అయ్యాను. ఇక నా చివరి కోరిక ఈ పసుపు కుంకుమలతో మీ చేతులమీదుగా వెళ్ళిపోవడం. కాని అది ఇంత త్వరలో తీరుతుందని నేననుకోలేదు. మీకు గుర్తుందా విజయని మీరు మర్చిపోలేని ఆ రోజుల్లో బలవంతంగా నావాడ్ని చేసుకుని. ఆమె తిరిగి రావడం జరిగితే మీ పక్క భార్య స్థానం ఆమెదే అన్నాను.

విజయ ఆకస్మాత్తుగా యివాళ రావడం నిజంగా నాకెంత ఆనందాన్నిచ్చిందో తెలుసా? ఆమెతో మీ జీవితాన్ని ఆనంద పూరితంగా గడిపేయండి. ఎన్నో కష్టాలు అనుభవించిన విజయను మీ చేరువతో. అవన్నీ మరిచిపోయేలా చేయండి:

ఓ స్త్రీగా నాకు దక్కాల్సిన వన్నీ దక్కాయి. ఇక తృప్తిగా కళ్లు మూస్తాను.

మీ చేతులమీదుగా వెళ్ళిపోతున్న

మీ విశాలి.

ఇన్‌స్పెక్టర్‌కి పిచ్చెక్కిపోయినట్లయింది. 'ఓ మనిషికోసం యిద్దరు స్త్రీలు యింత గొప్ప త్యాగాన్ని చేయడమా?' అని విస్మయంగా. జాలిగా చూస్తుండిపోయాడు.

స్పృహతప్పిన కుమార్‌ని పోలీసుల సహాయంతో మరో మంచంపైకి చేర్చి. ఫోన్‌వైపు నడిచాడు యిన్‌స్పెక్టర్-అంబు లెన్స్. డాక్టర్ తదితర కార్యక్రమం కోసం!

## హృదయం లేని శిల

నిన్నటి దాకా
ఏమీ తెలియని
నా హృదయాన్ని
నీ పరిచయం. ప్రణయంతో
శిలని శిల్పంగా చేశావు!
అనురాగ బంధాలతో
ప్రాణం పోసి
నాలోనూ ప్రేమానురాగాల్ని
రేకెత్తించావు!
కాని.
నీ ప్రేమని పొందాలంటే
నీ సాన్నిధ్యం కావాలంటే
శిలనేనని.
హృదయం లేదని అంటావు
ఇక నిన్నేమని ప్రేమించమంటావు?
ఇది నిజమా?
నీకు తగునా?!

—'దేవి'